## స్మార్ట్ నూతన రేషన్ కార్డు పంపిణీ






కూడేరు, సెప్టెంబర్ 15 (అనంత ప్రభ)
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయల్లో స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా కూడేరు మండల కేంద్రంలోని సచివాలయం-1 పరిధిలో సోమవారం రోజున స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమానికి డిప్యూటీ తహశీల్దారు ఉదయ్ భాస్కర్, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు శాంతి కుమారి, రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం స్థానిక గ్రామ సర్పంచ్ మీనుగ కు లలితమ్మ ఆధ్వర్యంలో మండల తెదేపా నాయకులు మండల కన్వీనర్ మురళి, జయ ప్రకాష్ గౌడ్, బాట వెంకటేష్, కొత్తపల్లి బొమ్మయ్య, గొల్ల వెంకటేష్, సన్నీరప్ప గారి నారాయణస్వామి, ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ డిజిటల్ రేషన్ కార్డును మండల వ్యాప్తంగా 12774 నూతన రేషన్ కార్డును పంపిణీ చేయడం జరుగుతుందని ఈ డిజిటల్ రేషన్ కార్డులలో లబ్ధిదారుల వివరాలు పొందుపరచడమే కాకుండా రేషన్ కార్డు యాజమాని ఫోటో తో పాటు మరొక ప్రక్క కార్డుపై క్యూఆర్ కోడ్ తో కూడిన లబ్ధిదారుల వివరాలను డీలర్లు సులభంగా గుర్తుపట్టే విధంగా కార్డులో ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు.ఎన్ని కేజీలు పంపిణీ చేయాలి వాటి వివరాలు డీలర్లు క్షుణ్ణంగా తెలుసుకునేందుకు వెసులుబాటు కల్పించారు. అదేవిధంగా రేషన్ పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరుపుకుండా పర్యవేక్షణ కోసం లైన్ ఇన్స్పెక్టర్లు ఉంటారని వారి తో పాటు గ్రామసచివాల అధికారులు ఉంటారని లబ్ధిదారులకు డీలర్లు జాగ్రత్తగా రేషన్ అందించాల్సి ఉంటుందని సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు శాంతి కుమారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మేనుగ లలితమ్మ తెదేపా మండల కన్వీనర్ మురళి, జయప్రకాష్ గౌడ్, బాట వెంకటేశులు, కొత్తపల్లి బొమ్మ య్య, సన్నీ రప్ప గారి నారాయణస్వామి, గొల్ల వెంకటేష్, కూడేరు మాజీ ఎంపీటీసీ భాస్కర్ గౌడ్,పుట్టా నరేష్, చోళసముద్రం సర్పంచ్ భర్త వడ్డే రాజు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని శింగనమల ఎమ్మార్వో కార్యాలయం దగ్గర నిరసన




శింగనమల, సెప్టెంబర్ 15 (అనంత ప్రభ)
రైతులకు యూరియాను అందించాలని కోరుతూశింగనమల ఎమ్మార్వో.కార్యాలయం దగ్గర నిరసన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్, మాట్లాడుతూ,
రైతాంగానికి సకాలంలో ఎరువులు అందించకపోవడం శోచనీ-యమన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ప్రతిపక్షములో ఉన్నపుడు రైతే రాజు,రైతు లేనిదే రాజ్యము లేదని భీరాలుపలుకుతారు, అధికారంలోకి వచ్చినవేంటనే ఇచ్చిన హామీలు భురదలో తొక్కుతున్నారు. ప్రభుత్వ విధానాలతో రైతులు ప్రతి సంవత్సరము అప్పులుపాలైకోలుకోలేక ఆత్మస్థైర్యము దెబ్బతిని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అగ్రహం వ్యక్తం చేశా-రు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరముఉంది రైతుజిల్లాలోని ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ పంటలకు నాణ్యమైన విత్తనాలు ఉచితంగా అందించి జిల్లాకు తగినంత యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వముగృహలకు వ్యవసాయ విద్యుత్ మోటార్లకు,స్మార్ట్ మీటర్లు బిగించే పక్రియను తక్షణం రద్దు చేయాలన్నారు.
హెచ్ ఎల్ సి ,హంద్రీనివాద్వారా పూర్తీ స్థాయిలో నీటీనివిడుదల చేసి చివరి అయుకట్టువరకు పంటలుపండేవరకు నీటిని విడుదలచేసే మెళుకవలుపాటించి రైతులను అదుకోవాలి,రైతు రుణ విమోచన చట్టం తెచ్చి,రైతుల రుణాలన్నింటిని ఓకే దఫా మాఫీ చేయాలని,పాడిపశువులకుఋణాలుఇచ్చి రైతులకుపాల మద్దతు ధర కల్పించాలన్నారు.రైతులకుకౌలు రైతులతరపున భీమా ప్రీమియము ప్రభుత్వాలుచెల్లించాలి,50 సంవత్సరాలు నిండిన రైతులకు రూ.10 వేలు పెన్షన్ అందించాలి,నకిలీ విత్తనాలు, ఎరువులు,పురుగుమందులు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతులతో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మధుయాదవ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులుచేనేతమధు,చికెన్ బాషా, రైతుసంఘముమండలఅధ్యక్షులుభయన్న,రైతుసంఘమునాయకులు ,వెంకటరెడ్డి,నారప్ప,రామసుబ్బారెడ్డి, అజయ్ ,తాతయ్య, చిరంజవి, నాగప్ప,రామక్రిష్ణ,అంజనప్ప,రైతు సంఘం నాయకులు రైతులు పాల్గొన్నారు.

## పోలీసులకు సవాలు విసురుతున్న దొంగలు



ఉరవకొండ, సెప్టెంబర్ 15 (అనంత ప్రభ)
వజ్రకరూరు మండలం కమలపాడులో మాజీ ఎంపిపి శైలజా రాజశేఖర్ రెడ్డి ఇంటిలో దొంగలు చొరబడ్డారు. బీరువాలో దాచిన 10 గ్రాముల బంగారు కమ్మలు, 5 కేజీల వెండి ఆభరణాలు, 10వేలు నగదును ఎత్తుకెళ్లారు. అదే విదంగా గ్రామంలోని శివాలయంలోనూ చోరీ జరిగింది. తాళాలు పగలగొట్టి హుండీలోని 15 వేలు నగదును దొంగిలించారు. అలాగే ఆ ఆలయ పూజారి దేవేంద్ర ఇంట్లోను దొంగలు పడ్డారు. బీరువా పగలగొట్టి 1.50 లక్షల నగదు, అరకేజీ వెండి ఎత్తుకెళ్లారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు దర్యాప్తు చేపట్టారు

## నేడే స్మార్ట్ కార్డులు పంపిణీ




ఉరవకొండ, సెప్టెంబర్ 15 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, శ్రీ పయ్యావుల కేశవ్ , మరియు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్, గారి ఆదేశాల మేరకు లత్తవరం గ్రామ మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప గారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన న్యూ స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మార్వో, వీఆర్వో సమక్షంలో మంగళవారం16వ తేదీన లత్తవరం గ్రామ సచివాలయం నందు 12:00 గంటలకు కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ వార్డు మెంబర్లు, రేషన్ డీలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.

## అనంతపురం జీసెస్ నగర్ నందు స్మార్ట్ రేషన్ కార్డులను క్లస్టర్ ఇంచార్జ్ సరిపూటి రమణ ఆధ్వర్యంలో పంపిణీ



అనంతపురం, సెప్టెంబర్ 15 (అనంత ప్రభ)
అనంతపురం జీసెస్ నగర్ నందు స్మార్ట్ రేషన్ కార్డులను క్లస్టర్ ఇంచార్జ్ సరిపూటి రమణ ఆధ్వర్యంలో పంపిని చేయడం జరిగింది ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధులు గా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ గారు యమ్.ఆర్.ఓ. హరి గారు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ రాయల్ మురళి గాజుల ఆదేన్న రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేష్ మాజీ కార్పొరేటర్లు బల్లా పళ్ళవి సీసాల శీను జిల్లా అధికార ప్రతినిధి నారాయణ స్వామి యాదవ్ మాజీ కో అప్షన్ మెంబర్ కృష్ణ కుమార్ మున్వర్ యూనిట్ ఇంచార్జ్ రజాక్ యన్.బి.కె నారాయణ స్వామి చెర్లోపల్లి రామకృష్ణ గారు లక్ష్మి గారు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు
ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి లాగ రేషన్ కార్డుల పైన చిన్న పిల్లల స్కూల్ బ్యాగ్ ల పైన చివరి కి బెల్ట్ పైన ఎక్కడ పడితే అక్కడ తన బొమ్మలు వేసుకొని ప్రచారం చేసుకో కుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా పాలన చేస్తూ ఇది మంచి ప్రభుత్వం అనే విధంగా చంద్రబాబు నాయుడు గారు పేరుతెచుకున్నారు అన్నారు






## నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన కౌన్సిలర్ విజయ్ కుమార్






తాడిపత్రి, సెప్టెంబర్ 15 (అనంత ప్రభ)
ఈరోజు తాడిపత్రి పట్టణంలోని నందలపాడు లోని లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగినది
ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ టీడీపీ జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కొత్త పథకాలను తీసుకొచ్చి అమలు చేస-్తున్నామని తెలిపారు. "దీపం" పథకం, "తల్లికి వందనం", "స్త్రీ శక్తి", "అన్నదాత సుఖీభవ" వంటి పథకాల ద్వారా మహిళలు, రైతులు, పేద కుటుంబాలందరికీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. ఇప్పుడు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు ద్వారా మరింత పారదర్శకతతో, వేగవంతంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారుల దాకా చేరుతాయని పేర్కొన్నారు.
"ఆర్థికంగా ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ, అభివృద్ధి - సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విజయకుమార్, స్టోర్ డీలర్ పుల్లయ్య, సచివాలయ సిబ్బంది (vro) రామాంజినేయులు, మహిళా పోలీస్ అపర్ణ , రామయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు

## మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా ధర్మవరం లో మెగా రక్తదాన శిబిరం విజయవంతం




ధర్మవరం, సెప్టెంబర్ 15 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా ధర్మవరం పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా, సత్యన్నసేన ఆధ్వర్యంలో మరియు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం ప్రాంగణంలో సోమవారం ఉదయం మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది కార్యకర్తలు, యువతీ యువకులు, సామాజిక సేవా నిబద్ధత కలిగిన ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను రక్షించే అవకాశం లభించిందని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని సత్యన్నసేన ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా
హరీష్ బాబు మరియు సత్యన్నసేన ప్రతినిధులు మాట్లాడుతూ %-%"రక్తదానం అనేది ప్రాణదానం. మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ స్ఫూర్తితో సత్యన్నసేన చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు సమాజానికి దోహదపడుతున్నాయి. ధర్మవరం ప్రజలు ఇంత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయం. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నాం" అని పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం ధర్మవరం పట్టణంలో ఒక గొప్ప సేవా యజ్ఞంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన వారు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, సత్యన్నసేన ప్రతినిధులు బాలు, విక్రమ్

## శ్రీ విద్యా ఇంగ్లీష్ మీడియం స్కూల్ పై చర్యలకు డిమాండ్. బంజారా సంఘం పీ జీ ఆర్ యస్ లో ఫిర్యాదు



వజ్రకరూరు, సెప్టెంబర్ 15 (అనంత ప్రభ)
గిరిజనుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వజ్రకరూరులో సోమవారం జరిగిన పీజీ ఆర్ఎస్ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు సుబ్రహ్మణ్యం నాయక్ ఫిర్యాదు చేశారు.
నిబంధనలను అతిక్రమించి అధిక మొత్తంలో ఫీజు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పి జి ఆర్ ఎస్ లో బంజారా సంఘం ప్రతినిధి ఎస్ కె సుబ్రహ్మణ్యం నాయక్ వజ్రకరూరు తాసిల్దార్ నరేష్ కుమార్ కు ఫిర్యాదు చేశారు సోమవారం నాడు వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామంలోని శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు గిరిజన విద్యార్థులతో అధిక మొత్తంలో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదులు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి తమ ఇష్టారాజ్యంగా పేదలతో అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ లాభార్జన గడిస్తున్నారని నాణ్యమైన విద్య కూడా అందజేయడం లేదని అర్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన జరగడంలేదని వాపోయారు స్కూలు నందు కనీస సౌకర్యాలు కూడా లేవని పేర్కొన్నారు సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని అక్రమ వసూళ్లను ఆపాలని విజ్ఞప్తి చేశారు

## నిబంధనలకు విరుద్ధంగా జ్యోతి స్కూలుకు అనుమతులు మంజూరు చేసిన ఉన్నత అధికారులపై చర్యలు తీసుకోవాలి




ఉరవకొండ, సెప్టెంబర్ 15 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలో అనుమతులు లేకుండా నడుపుతున్న విద్యాసంస్థలపై కాసులకు కక్కుర్తి పడి రేకుల షెడ్డులో నడుపుతున్న పాఠశాలకు అనుమతులు మంజూరు చేసిన జిల్లా డిఇఓ గారిని,ఉరవకొండ ఎంఈఓ ఈశ్వరప్ప ని విధుల నుంచి తొలగించాలని ఈరోజు జిల్లా అధికారులకు ఏఐఎఫ్డిఎస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల వేదికలో మండల వినతి పత్రం ఇస్తూ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు నడుపుతున్న కానీ అక్కడున్న మండల విద్యాధికారి మాత్రం నిమ్మకు నీరు ఎత్తునట్టు డబ్బులు దయంగా నిధులు నిర్వహిస్తున్నారు అబాకస్ కోర్స్ వేల రూపాయలు వసూలు చేస్తున్నారే అని సమాచారం తెలియజేసిన కూడా ఎంఈఓ గారికి చలనం లేదు ఒకపక్క ఏమో రేకుల షెడ్డులో బండలు కాంపౌండ్ల మధ్య తరగతి నిర్వహిస్తున్న . గతంలో వర్షం గాలుకు. టాపు లేచి పైన . ఇదింత జరుగుతున్న మండల విద్యా అధికారి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నాడు. కనీసం తనిఖీలు కూడా చేయనులేని పరిస్థితి ఉరవకొండలో ఉంది అనేకసార్లు వినతిపత్రం ఇచ్చినా కూడా చెత్తబుట్టిలోకి వేస్తాడు అటువంటి జ్యోతి స్కూల్ వెంటనే చర్యలు తీసుకోవాలా జిల్లా ఉన్నత అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము

## గడేకల్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



ఉరవకొండ, సెప్టెంబర్ 15 (అనంత ప్రభ)
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెద్ద కొట్టాలపల్లి పరిధిలోని గడేకల్ గ్రామంలో డాక్టర్ జయ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఆదివారం వచ్చిన వార్త పత్రికల ప్రచురితమైన గడేకల్లో డెంగ్యూ జ్వరాలుసోకినందున వైద్య సిబ్బంది టీములుగా విడిపోయి గ్రామంలో ఇంటింటికి తిరిగి జ్వరాల సర్వే చేయడం జరిగినది మరియు దోమలు నిలువ ఉన్న నీటి నిలువలను తొలగించడం చెత్తాచెదారంను తొలగించడం బ్లీచింగ్ పౌడర్ చెల్లించడం జరిగినది పంచాయతీ సిబ్బంది గ్రామంలో పారిశుద్ధ్య పనులు జరిపించడం జరిగినది ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగినది ఉచిత వైద్య శిబిరం నందు 60 మందికి గాను పదిమంది జ్వర లక్షణాలు ఉన్నవారికి రక్త పూత సేకరణ చేయడం జరిగినది ఈ కార్యక్రమం నందు ముఖ్యఅతిథిగా జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి పర్యవేక్షించడం జరిగినది మరియు వైద్య సిబ్బంది మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ కోదండరామిరెడ్డి ఎం పి హెచ్ ఈ ఓ తిరుపాల్ నాయక్ సూపర్వైజర్ పద్మ కుమారి ఆరోగ్య కార్యకర్త శ్రీనివాసులు, లీలావతి సుగుణ మరియు ఎం ఎల్ హెచ్ పి ప్రమీల ఫర్జానా మరియు ఆశ కార్యకర్తలు జానకి బండెమ్మ చిట్టెమ్మ గీత మరియు పంచాయతీ సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ సోమయ్య పాల్గొన్నారు. జరిగింది.

## కొడికొండ చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ



హిందూపూర్, సెప్టెంబర్ 15 (అనంత ప్రభ)
ఈ రోజు రాజా శ్రీ. పి. నాగమద్దయ్య సార్, డిప్యూటీ కమీషనర్, అనంతపురం, శ్రీ. యం. శ్రీ రామ్ గారు అసిస్టెంట్ సూపరింటెండెంట్, ఎన్ఫోర్స్మెంట్ వింగ్, అనంతపురం వారు, హిందూపూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న చిలమత్తూరు మండలం బెంగళూరు - హైదరాబాద్ జాతీయ రహదారి నందు గల కొడికొండ చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడమైనది, తధానంతరం వాహనాలు తనిఖీ నిర్వహించి, సిబ్బందికి వాహనాలు క్షుణ్ణగా తనిఖీ చేయాలని, కర్ణాటక రాష్ట్ర అక్రమ మద్యం రవాణా అరికట్టాలని, సిబ్బంది చెక్ పోస్ట్ నందు విధులకు హాజరు ఉండి, సక్రమంగా విధుల నిర్వహించ వలెనని, మంచి ప్రతిభ కల్గిన వారికీ, కేసులు నమోదు చేసిన సిబ్బందికి రివార్డ్స్, ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరుగునని, రికార్డు లను పరిశీలించి, ఇన్స్పెక్షన్ నిర్వహించి, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇవ్వడమైనది. ఈ తనిఖీల నందు కొడికొండ చెక్ పోస్ట్ ఎస్ ఐ. విజయ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొనడమైనది